క్లుప్తంగా

టీడీపీ నుంచి వైఎస్సార్ సీపీలో చేరిక



పడమర ఖండ్రికలో పార్టీలో చేరిన వారితో వైఎస్సార్ సీపీ నాయకులు

కపిలేశ్వరపురం: మండలంలోని పడమర ఖండ్రిక గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు పలువురు శుక్రవారం వైఎస్సార్ సీపీలో చేరారు. టీడీపీకి చెందిన అయిల సత్యనారాయణ, బొల్లోజు సత్యనారాయణ, కొమ్మిశెట్టి నాగేశ్వరరావు వైఎస్సార్ సీపీలో చేరగా వారికి గ్రామ వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు కవల శ్రీనివాస్, సర్పంచ్ తిరునాతి ఆదిలక్ష్మి, నాయకులు తిరునాతి వెంకటేశ్వరరావు, నేల సూర్యకుమార్, మాజీ సర్పంచ్ వంగా శ్రీనివాస్ పార్టీ కండువాలను కప్పి సాదరంగా ఆహ్వానించారు.

రిజిస్టర్డ్ ఇళ్ల పట్టాల పంపిణీ

కపిలేశ్వరపురం: మండలంలోని అంగర సచివాలయంలో జగనన్న కాలనీల్లో స్థలం పొందిన లబ్ధిదారులకు శుక్రవారం రిజిస్టర్డ్ ఇళ్ల పట్టాలను అందజేశారు. గ్రామానికి చెందిన 130 మందికి పట్టాలు మంజూరు కాగా వాటిని సర్పంచ్ వాసా కోటేశ్వరరావు, ఎంపీటీసీ సభ్యుడు అడ్డాల శ్రీనివాస్, మేడిశెట్టి దుర్గారావు, ఉప సర్పంచ్ యర్రా వీరన్నబాబు, వైఎస్సార్ సీపీ అనుబంధ విభాగాల జిల్లా నాయకులు పసలపూడి శ్రీనివాస్, సచివాలయ కార్యదర్శి ఎస్‌ఎం ఆలీ చేతుల మీదుగా అందజేశారు. మండల సాగు సలహా మండలి సభ్యులు మేడిశెట్టి దుర్గారావు మాట్లాడుతూ పేదలకు సొంతింటి కల సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలోనే సాధ్యమయిందన్నారు. కార్యక్రమంలో మండల సచివాలయాల కన్వీనర్ పాలింగి శ్రీనివాస్, వైఎస్సార్ సీపీ నాయకులు పాల్గొన్నారు.

పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరచాలి



విరాళాన్ని అందుకున్న విద్యార్థులు

కె.గంగవరం: త్వరలో జరగనున్న పదో తరగతి పరీక్షల్లో విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచి పాఠశాలలకు మంచి పేరు తేవాలని కళామతల్లి సంస్థ అధినేతలు కృష్ణమూర్తి, రాధాకృష్ణ అన్నారు. మండల కేంద్రమైన కె.గంగవరం ఉన్నత పాఠశాలలో శుక్రవారం పదో తరగతి విద్యార్థులకు ఉచితంగా పరీక్షల కోసం అట్టలు, రెండు పెన్నులు, జామెట్రీ బాక్స్‌లు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం విద్యార్థుల చదువు కోసం ఎన్నో పథకాలు అమలు చేయడంతో పాటు పౌష్టిక ఆహారం అందిస్తోందని ప్రభుత్వ ప్రోత్సాహకాలను, దాతల ప్రోత్సాహాలను సద్వినియోగం చేసుకుని చదువులో రాణించాలని కోరారు. హెచ్‌ఎం వెంకటేశ్వరరావు, ఉపాధ్యాయులు భీమరాజు, లక్ష్మీ, శ్రీనివాసు, ఏడుకొండలు పాల్గొన్నారు.

ఏఎంసీ చైర్మన్‌గా సింహాచలం ప్రమాణ స్వీకారం



చైర్మన్‌గా బాధ్యతలు చేపడుతున్న సింహాచలం

కపిలేశ్వరపురం (మండపేట): మండలంలోని వెదురుమూడికి చెందిన నక్క సింహాచలం శుక్రవారం మండపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా ప్రమాణ స్వీకారం చేశారు. ద్వారపూడిలోని ఏఎంసీ కార్యాలయంలో సింహాచలంతో కార్యదర్శి పీవీవీస్ సుబ్బరాజు ప్రమాణం చేయించారు. కార్యదర్శి మాట్లాడుతూ ఉన్నతాధికారుల ఉత్తర్వులు మేరకు నూతనంగా చైర్మన్ సింహాచలంతో పాటు డైరెక్టర్‌గా మల్లిడి శ్రీహరినాథరెడ్డి ప్రమాణం చేశారన్నారు. గత పాలకవర్గంలోని వైస్ చైర్మన్ చిక్కాల శ్రీనివాసరావు, ఇతర సభ్యులు యథావిధిగా డైరెక్టర్లుగా కొనసాగుతారన్నారు. సింహాచలం మాట్లాడుతూ వ్యవసాయ అనుబంధ మార్కెట్ ఉత్పత్తుల మెరుగుదలకు కృషి చేస్తానన్నారు.

నేడు ఉచిత నేత్ర, దంత వైద్య శిబిరం

రాయవరం: మండలంలోని సోమేశ్వరంలో శ్రీముసలమ్మ తల్లి కేర్ క్లబ్, కాకినాడ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శనివారం ఉచిత నేత్ర వైద్య శిబిరాన్ని నిర్వహించనున్నారు. ఈ విషయాన్ని శ్రీముసలమ్మ తల్లి కేర్ క్లబ్ ప్రతినిధులు శుక్రవారం విలేకరులకు తెలిపారు. జగ్గంపేట లయన్స్ ఐ హాస్పిటల్ పర్యవేక్షణలో ఉచిత నేత్ర వైద్య శిబిరం, ఉప్పాడకు చెందిన లత మల్టీ స్పెషాలిటీ డెంటల్ హాస్పిటల్ పర్యవేక్షణలో ఉచిత దంత వైద్య శిబిరాన్ని, కాకినాడ మెడికోవర్ హాస్పిటల్ పర్యవేక్షణలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నామన్నారు. స్థానిక శెట్టిబలిజ కల్యాణ మంటపంలో ఉదయం 9 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తామన్నారు.

ప్రగతి పథంలో పల్లెలు

- 15వ ఆర్థిక సంఘం నిధులతో అభివృద్ధి
- మెరుగుపడిన గ్రామ రహదారులు
- పంచాయతీల నిర్వహణకు తోడ్పాటు

కపిలేశ్వరపురం: 15వ ఆర్థిక సంఘం నిధులు విడుదలతో గ్రామాల అభివృద్ధి సాధ్యపడింది. గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి ఆర్థిక సంఘం విడుదల చేసిన నిధులు చేదోడు వాదోడుగా ఉపకరించాయి. ఐదేళ్లకు ఒకసారి ఆర్థిక సంఘం నిధులను విడుదల చేస్తుంది. 2023 ఆర్థిక సంవత్సరంలో నిధులను నాలుగు విడతలుగా విడుదల చేసేందుకు 15వ ఆర్థిక సంఘం ప్రణాళికను రూపొందించింది. దాని ప్రకారం ఇప్పటి వరకూ మూడు విడతల సొమ్ము పంచాయతీలకు అందింది. 2023 అక్టోబర్‌లో మొదటి విడత, 2024 జనవరిలో మరో విడత నిధులు విడుదలయ్యాయి. నాలుగో విడత మంజూరు కావాల్సి ఉంది. ఆర్థిక సంఘం నిధుల్లో 60 శాతం టైడ్ గ్రాంట్‌గా విడుదల చేస్తుంది. ఆ నిధుల్లో 30 శాతం పారిశుద్ధ్య కార్యకలాపాలకు, 30 శాతం తాగునీటి సదుపాయం మెరుగుదలకు ఖర్చు చేస్తారు. అన్‌టైడ్ నిధులుగా మిగిలిన 40 శాతం పంచాయతీ పరిధిలోని అభివృద్ధి కార్యక్రమాలకు, నిర్వహణ ఖర్చులు, కరెంటు బిల్లుల చెల్లింపు, వీధిలైట్ల ఏర్పాటు, రహదారులు, డ్రెయిన్లు, ప్రభుత్వ భవనాల చిన్నపాటి మరమ్మతు పనులు, ఇతర అభివృద్ధి పనులకు ఖర్చు చేస్తారు. మూడు విడతలుగా విడుదలైన 15వ ఆర్థిక సంఘం నిధులు గ్రామాల అభివృద్ధికి ఉపయోగపడ్డాయి.

పంచాయతీలు బలోపేతం



15వ ఆర్థిక సంఘం నిధులు మూడు విడతలుగా విడుదల చేశారు. వాటితో పంచాయతీలు నిర్వహణ సులభతరమైంది. పారిశుధ్య చర్యలు మెరుగుపడ్డాయి.
– సలాది వీరబాబు, మాజీ సర్పంచ్, కోరుమిల్లి



15వ ఆర్థిక సంఘం నిధుల భాగస్వామ్యంతో నిర్మితమైన కోరుమిల్లిలోని రహదారి

నిధులు పంపిణీ ఇలా..

గ్రామం	మొదటి విడత(రూ.)	రెండో విడత(రూ.)	మూడో విడత(రూ.)
అద్దంకివారిలంక	2,07,598	5,44,995	5,45,531
అంగర	9,34,779	17,22,034	17,23,730
అచ్యుతాపురం	82,896	2,77,947	2,78,220
కాలేరు	2,82,800	4,81,678	4,82,152
కపిలేశ్వరపురం	4,61,698	15,48,053	15,49,576
కేదారిలంక	4,24,307	7,36,368	7,37,092
కోరుమిల్లి	3,36,417	11,27,993	11,29,102
మాచర	3,57,442	7,23,115	7,23,826
నిడసనమెట్ట	90,392	2,37,302	2,37,536
నాగులచెరువు	44,864	1,50,427	1,50,575
నల్లూరు	2,98,566	5,21,065	5,21,579
నేలటూరు	3,65,845	6,54,444	6,55,088
టేకి	6,33,194	11,71,411	11,72,564
తాతపూడి	1,28,105	4,29,531	4,29,953
వడ్లమూరు	99,816	3,34,678	3,35,008
వాకతిప్ప	2,40,762	3,86,717	3,07,097
వల్లూరు	2,40,415	7,53,204	7,53,945
వెదురుమూడి	1,46,250	4,60,920	4,61,373
పడమర ఖండ్రిక	1,97,409	6,61,904	6,62,554
మొత్తం	55,73,555	1,29,23,786	1,29,36,501

సారా స్వాధీనం

కపిలేశ్వరపురం: మండలంలోని వల్లూరు శివారులో నిందితుడు వాసంశెట్టి వెంకన్న నుంచి గురువారం అంగర పోలీసులు రూ. 900 విలువ చేసే మూడు లీటర్ల నాటు సారాను స్వాధీనం చేసుకున్నారు. విశ్వసనీయ సమాచారం మేరకు దాడి చేసి, నిందితుడిని అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసినట్టు ఎస్సై పరదేశి తెలిపారు.

కేంద్ర సాయుధ బలగాల కవాతు



మాచరలో కవాతు చేస్తున్న సాయుధ పోలీసులు

కపిలేశ్వరపురం: మండలంలోని మాచర, మాచర మట్టలు, కోరుమిల్లి గ్రామాల్లో శుక్రవారం కేంద్ర సాయుధ బలగాలు కవాతు చేశాయి. సీఐ శ్రీధర్ పర్యవేక్షణలో అంగర ఎస్సై అందె పరదేశి ఆధ్వర్యంలో గ్రామ వీధుల్లో సుమారు 90 మంది సాయుధ పోలీసులు కవాతు చేశారు. రానున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఉన్నతాధికారుల ఆదేశాలు మేరకు కవాతు నిర్వహించామని, సామరస్య వాతావరణంలో అర్హులంతా ఓటు వేయాలన్న లక్ష్య సాధనలో భాగంగా కవాతు చేసినట్టు ఎస్సై తెలిపారు.

ప్రజల వద్దకే ప్రభుత్వ పాలన



బాలాంత్రంలో ఆర్‌బీకేను ప్రారంభించిన ఎంపీ బోస్

కె.గంగవరం: ప్రజల వద్దకే సంక్షేమ పథకాలు, పాలన అందించడం లక్ష్యంగా ప్రభుత్వం అడుగులు వేసిందని రాజ్యసభ సభ్యుడు పిల్లి సుభాష్ చంద్రబోస్ అన్నారు. మండల పరిధిలోని బాలాంత్రం, వట్రపూడి గ్రామాల్లో శుక్రవారం రైతు భరోసా కేంద్రం, వెల్‌నెస్ సెంటర్, సచివాయాలను రిబ్బన్ కటింగ్ చేసి శిలాఫలకం ఆవిష్కరించి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గడిచిన నాలుగన్నరేళ్లకుపైగా సీఎం జగన్ మోహన్‌రెడ్డి సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా భావించి పాలన సాగించారన్నారు. పేదవారి కుటుంబాల్లో ఆనందం చూడాలనే ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేసి వారిని ఆర్థికంగా ఆదుకున్నారన్నారు. కరోనా లాంటి విపత్కర పరిస్థితిలో కూడా ప్రజలను ఆదుకున్న ఏకైక ప్రభుత్వం సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వమన్నారు. రానున్న కాలంలో జరిగే ఎన్నికల్లో మళ్లీ సీఎంగా జగన్ మోహన్‌రెడ్డిని చేయడానికి ప్రతి ఒక్కరూ తమ ఆశీర్వాదం అందించాలని కోరారు. ఎంపీపీ పంపన నాగమణి, డీసీఎంఎస్ డైరెక్టర్ పెట్టా శ్రీనివాస్, మార్కెట్ కమిటీ చైర్మన్ పండు గోవిందరాజు, జిల్లా వ్యవసాయ సలహా కమిటీ సభ్యులు బత్తుల అప్పారావు, ఎంపీటీసీ సభ్యుడు కోటి సత్తిబాబు, సర్పంచ్ చాగంటి సాంబశివరావు పాల్గొన్నారు.

తాళ్లపొలంలో..

రామచంద్రపురం రూరల్: మండలంలోని తాళ్లపొలంలో నూతనంగా నిర్మించిన రైతు భరోసా కేంద్రాన్ని రాజ్యసభ సభ్యుడు పిల్లి సుభాష్‌చంద్ర బోస్ శుక్రవారం ప్రారంభించారు. గ్రామ సర్పంచ్ కట్టా గోవిందు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎంపీ బోస్ రిబ్బన్ కత్తిరించి రైతు భరోసా కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా బోస్ మాట్లాడుతూ గ్రామ స్థాయిలోనే రైతులకు సలహాలు, సూచనలు, ఎరువులు, విత్తనాలు అందే విధంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఏర్పాటు చేసిన రైతు భరోసా కేంద్రాలు నిజంగానే రైతులకు భరోసాను కల్పిస్తున్నాయన్నారు.మార్కెట్ కమిటీ చైర్మన్ పండు గోవిందరాజు, ఎంపీపీ అంబటి భవాని, ఎంపీటీసీ సభ్యుడు పంపన ఏడుకొండలు, గ్రామ ఉప సర్పంచ్ వల్లు శివ, పలు గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధి వైఎస్సార్ సీపీతోనే సాధ్యం

ఎమ్మెల్సీ తోట

కపిలేశ్వరపురం: నియోజకవర్గంలోని గ్రామాల అభివృద్ధి వైఎస్సార్ సీపీతోనే సాధ్యపడిందని ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు అన్నారు. మండలంలోని తాతపూడి బ్యాంక్ కెనాల్‌పై నూతనంగా నిర్మితమైన కాలిబాట వంతెనను శుక్రవారం ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు ప్రారంభించారు. మండల పరిషత్ నిధులు రూ.20 లక్షలు, పంచాయతీ నిధులు రూ.5 లక్షలు మొత్తం రూ.25 లక్షలతో వంతెనను నిర్మించారు. బీసీ ఏరియాలో రూ.8.70 లక్షల గడప గడపకూ మన ప్రభుత్వం నిధులతో నిర్మించిన సీసీ రహదారిని ప్రారంభించారు. రూ.25 లక్షలతో నిర్మించిన సచివాలయం, రూ.పది లక్షలతో నిర్మించిన వెల్‌నెస్ సెంటర్‌లను ప్రారంభించారు. మాచరలో వెల్‌నెస్ సెంటర్‌ను ప్రారంభించారు. గ్రామ శివారు శ్రీరామపురంలో రూ.83.90 లక్షలు, నల్లూరులో రూ. 83.10 లక్షలతో నిర్మించతలపెట్టిన బీటీ రహదారులకు శంకుస్థాపన చేశారు. తాతపూడిలో కాలిబాట వంతెనతో గ్రామంతోపాటు సమీప ప్రాంతాల ప్రజలకు గోదావరి గట్టు మీదుగా రావులపాలెం, యానాం ప్రాంతాలకు రాకపోకలు సాగించేందుకు వంతెన అనువుగా ఉంటుంది. వంతెన నిర్మాణానికి కృషి చేసిన ఎమ్మెల్సీ తోటకు గ్రామ ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఎంపీపీ మేడిశెట్టి సత్యవేణి, జెడ్పీటీసీ సభ్యుడు పుట్టపూడి అబ్బు, సర్పంచ్‌లు వాసంశెట్టి సునీత, గూటం శ్రావణి, ఎంపీటీసీ సభ్యుడు జుత్తుక వెంకటలక్ష్మి, గ్రామ వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు గూటం సత్యనారాయణ, వాసంశెట్టి విష్ణు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

నాణ్యమైన వైద్యం అందించడమే లక్ష్యం




శిబిరంలో వైద్య పరీక్షలు చేయించుకుంటున్న ఎంపీటీసీ సభ్యుడు దుర్గాప్రసాద్

కె.గంగవరం: ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్‌కు అనుసంధానంగా జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రవేశపెట్టిందని ఎంపీటీసీ సభ్యుడు పిల్లి దుర్గాప్రసాద్, సర్పంచ్ చిల్లే నాగేశ్వరరావు అన్నారు. మండల పరిధిలోని కూళ్ల సచివాలయం వద్ద శుక్రవారం రెండో విడత జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో దుర్గాప్రసాద్ మాట్లాడుతూ ప్రతి ఇంటికి వెళ్లి ప్రాథమిక వైద్య పరీక్షల ద్వారా అనారోగ్య సమస్యల్ని గుర్తించి, వారికి ఉచితంగా వైద్యం అందించడంతో పాటు సలహాలు, సూచనలు కూడా వైద్య సిబ్బంది ఇస్తారన్నారు. ప్రభుత్వం ప్రజల ఆరోగ్యానికి పెద్ద పీట వేసిందని గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు మెరుగైన వైద్యం ఇంటి వద్దకే అందించేందుకు ఇప్పటికే ఫ్యామిలీ డాక్టర్ విధానాన్ని ప్రవేశపెట్టిందన్నారు. ప్రతి సచివాలయ పరిధిలో వెల్‌నెస్ సెంటర్ల నిర్మాణం చేపట్టి పూర్తి స్థాయి వైద్యులను నియమించడంతో పాటు మందులను అందుబాటులో ఉంచారన్నారు. ప్రస్తుతం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంతో ప్రతి ఒక్కరికి ఆరోగ్య పరీక్షలు ఉచితంగా చేసి మందులు కూడా ఉచితంగా అందిస్తున్నారని ప్రతి ఒక్కరు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గ్రామ పెద్దలు చిట్టూరి చిన్ని, పామర్రు పీహెచ్‌సీ వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

రాయవరం: మండపేట ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలో రాయవరం మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని నిర్వహించారు. స్థానిక మండల పరిషత్ సమావేశపు హాలులో ఐసీడీఎస్ పీవో అధికారి గజలక్ష్మి ఆధ్వర్యంలో బేటీ బచావో..బేటీ పడావో కార్యక్రమంలో భాగంగా జాతీయ బాలికా దినోత్సవం, అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా చాణక్య ఆస్పత్రి గైనకాలజిస్ట్ డాక్టర్ ప్రత్యూష, ఎంపీడీవో కె.వెంకటలక్ష్మి మాట్లాడుతూ బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలను వివరించారు. ఆడపిల్లని రక్షిద్దాం..ఆడపిల్లని చదివిద్దాం'లోగో ఉన్న స్టిక్కర్లు, బాల్య వివాహాల నిషేధ చట్టం పోస్టర్స్‌ను ఈ సందర్భంగా ఆవిష్కరించారు. వివిధ రంగాల్లో ప్రతిభ కనబర్చిన మహిళలు, కిశోర బాలికలు,వైద్య, ఐసీడీఎస్, పంచాయతీ రాజ్ శాఖల సిబ్బందికి మెమెంటోలు అందజేశారు.



స్టిక్కర్లు, బాల్య వివాహాల నిషేధ చట్టం పోస్టర్లతో అధికారులు, కిషోర బాలికలు

వైఎస్సార్ సీపీని భారీ మెజార్టీతో గెలిపించండి

చేయూత, ఆసరా పంపిణీలో ఎమ్మెల్సీ త్రిమూర్తులు



వెదురుపాకలో వైఎస్సార్ ఆసరా, చేయూత పథకం కింద చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్సీ త్రిమూర్తులు

రాయవరం: త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ప్రతి ఒక్కరూ ఓటు వేసి, భారీ మెజార్టీతో వైఎస్సార్ సీపీకి తిరిగి పట్టం కట్టాలని ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు పిలుపునిచ్చారు. మండలంలోని వెదురుపాక జగనన్న హౌస్ సైట్‌లో వైఎస్సార్ చేయూత, ఆసరా, జగనన్న ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమం శుక్రవారం అట్టహాసంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మల్లిడి సూరారెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎమ్మెల్సీ త్రిమూర్తులు మాట్లాడుతూ సాధారణ ఎన్నికల్లో ఒక ఓటు ఎమ్మెల్యే, మరొక ఓటు ఎంపీకి ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి సంక్షేమ సారథి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని బలపర్చాల్సిన చారిత్రక అవసరం ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. టీడీపీ నాయకులు చెప్పే మోసపూరిత మాటలు నమ్మి ఓట్లు వేస్తే పేదలకు అందాల్సిన సంక్షేమ పథకాలు మాయమవుతాయన్నారు. మహిళలు ఆర్థికంగా ఎదగాలనే లక్ష్యంతో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వైఎస్సార్ ఆసరా, వైఎస్సార్ చేయూత పథకాల ద్వారా క్రమం తప్పకుండా ఆర్థిక సాయాన్ని అందజేస్తున్నారన్నారు. మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించినప్పుడే సమాజం ముందుకు వెళ్తుందన్నారు. కరోనా కష్టకాలంలో కూడా రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దుర్భరంగా ఉన్నప్పటికీ ప్రజల సంక్షేమాన్ని కాంక్షించి సంక్షేమ పథకాలను నిరాటంకంగా అమలు చేసిన ఘనత సీఎం జగన్‌కే దక్కుతుందన్నారు. అనంతరం వైఎస్సార్ ఆసరా పథకం కింద నాల్గవ విడతగా 112 మహిళా శక్తి సంఘాలకు రూ.98,08,954, వైఎస్సార్ చేయూత పథకం కింద 273 మంది లబ్ధిదారులకు రూ.51,18,750 చెక్కులను ఎమ్మెల్సీ త్రిమూర్తులు పంపిణీ చేశారు. 194 మంది లబ్ధిదారులకు జగనన్న ఇళ్ల పట్టాల రిజిస్ట్రేషన్ పత్రాలను అందజేశారు. జెడ్పీటీసీ సభ్యురాలు నల్లమిల్లి మంగతాయారు, ఎంపీపీ నౌడు వెంకటరమణ, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సిరిపురపు శ్రీనివాసరావు, ఎంపీటీసీ సభ్యురాలు వాసంశెట్టి రామలక్ష్మి, దేవస్థానం చైర్మన్లు టేకుమూడి రాంబాబు, తాడి బులివెంకటరెడ్డి, వైఎస్సార్ సీపీ నేతలు సత్తి పద్దారెడ్డి, గుడిమెట్ల విజయభాస్కరరెడ్డి, యానిమేటర్ల సంఘం ప్రెసిడెంట్ ఎం.శ్రీదేవి, డ్వాక్రా యానిమేటర్లు, వైఎస్సార్ సీపీ నేతలు పాల్గొన్నారు.

సంక్షేమాభివృద్ధికి మళ్లీ జగన్‌ను సీఎం చేయాలి

గొల్లపాలెంలో గడప గడపకూ మన ప్రభుత్వం



గడప గడపకూ కార్యక్రమంలో నియోజకవర్గ కో ఆర్డినేటర్ సూర్యప్రకాశ్ తదితరులు

కాజులూరు: మండలంలోని గొల్లపాలెంలో శుక్రవారం జరిగిన గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం పార్టీ నాయకులు, కార్యకర్తల నడుమ కోలాహలంగా సాగింది. గ్రామ ఉప సర్పంచ్ తాడి భువనేశ్వరీదేవి, వైఎస్సార్ సీపీ నేత, గ్రామ మాజీ సర్పంచ్ కొప్పుల సత్యనారాయణల ఆధ్వర్యంలో వైఎస్సార్ సీపీ నియోజకవర్గ కో ఆర్డినేటర్ పిల్లి సూర్యప్రకాశ్, నియోజకవర్గ పార్టీ ఎన్నికల పరిశీలకులు చింతలపాటి శ్రీనివాస్ తదితరులు ఇంటింటా పర్యటించి జగనన్న ప్రభుత్వం అధికారంలోనికి వచ్చిన తర్వాత ప్రతీ కుటుంబానికి కలిగిన లబ్ధిని వివరించారు. రానున్న ఎన్నికలలో ఫ్యాను గుర్తుకు ఓటు వెయ్యాలని ఓటర్లను అభ్యర్థించారు. అడుగడుగునా స్థానిక మహిళలు నాయకులకు హారతులిచ్చి స్వాగతం పలికారు. యువత బాణసంచా కాల్పులు, డీజే, తీన్‌మార్‌లతో గ్రామమంతా జాతరను తలపించింది. ఈ సందర్భంగా వైఎస్సార్ సీపీ నియోజకవర్గ కో ఆర్డినేటర్ పిల్లి సూర్యప్రకాశ్ మాట్లాడుతూ రాష్ట్రంలో పేద ప్రజల జీవన ప్రమాణాలు మరింత మెరుగుపడాలంటే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మరోసారి ముఖ్యమంత్రి కావాలన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగనన్న ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన హామీలన్నీ నూరుశాతం అమలు చేయడంతోపాటు ప్రజా అవసరాలకు అనుగుణంగా ఎన్నికలలో ప్రకటించిన పథకాలు అమలు చేస్తున్నారన్నారు. భారతదేశం మొత్తం మీద ఇంత భారీ ఎత్తున పెద్ద సంఖ్యలో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ఘనత ఒక్క జగనన్నకే దక్కుతుందన్నారు. పార్టీ నియోజకవర్గ ఎన్నికల పరిశీలకుడు చింతలపాటి శ్రీనివాస్ మాట్లాడుతూ మోసపూరిత వాగ్దానాలు చేస్తున్న తెలుగుదేశం, జనసేన, బీజేపీ కూటమిని ప్రజలు ధీదరించుకుంటున్నారన్నారు.

సంక్షేమ పాలనకు మద్దతివ్వండి

రూ.50 లక్షలతో అభివృద్ధి పనులు ప్రారంభం



వి.సావరంలో అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న వైఎస్సార్ సీపీ యువనేత పృథ్వీరాజ్

రాయవరం: ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి రానున్న సాధారణ ఎన్నికల్లో తోడుగా ఉండి ప్రతీ ఒక్కరూ మద్దతివ్వాలని వైఎస్సార్ సీపీ యువనేత తోట పృథ్వీరాజ్ అన్నారు. మండలంలోని వి.సావరంలో అభివృద్ధి పనులు ప్రారంభోత్సవంలో పృథ్వీరాజ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ కాకి కృష్ణవేణి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న పృథ్వీరాజ్ మాట్లాడుతూ ప్రతి పేదవాడి గుండెల్లో జగనన్న గూడుకట్టుకుని ఉన్నారన్నారు. ఐదేళ్లుగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ కార్యక్రమాలతో పాటు, చేసిన అభివృద్ధి దీనికి కారణమన్నారు. ప్రతి ఒక్కరూ జగనన్నకు అండగా ఉండి కలిసి పనిచేసి పార్టీని గెలిపించాలని కోరారు. పోలింగ్ బూత్‌లో రెండు ఓట్లు ఇస్తారని, వాటిని ఫ్యాన్ గుర్తుపై వేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో ఉప సర్పంచ్ వెలగల సత్యనారాయణరెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు నల్లమిల్లి మంగతాయారు, ఎంపీపీ నౌడు వెంకటరమణ, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సిరిపురపు శ్రీనివాసరావు మాట్లాడుతూ అధికారమే పరమావధిగా ప్రతిపక్షాలు పని చేస్తుంటే, అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా వైఎస్సార్ సీపీ పనిచేస్తోందన్నారు. అనంతరం 75 మహిళా శక్తి సంఘాలకు వైఎస్సార్ ఆసరా పథకం నాలుగో విడత కింద రూ.73,51,414, వైఎస్సార్ చేయూత పథకం కింద 233 మంది లబ్ధిదారులకు రూ.43,68,750 చెక్కులను పృథ్వీరాజ్ చేతుల మీదుగా అందజేశారు. అంతకుముందు గ్రామంలో రూ.50లక్షలతో నిర్మించిన సచివాలయం, సీసీ రోడ్లు, డ్రైన్లను ప్రజాప్రతినిధుల చేతుల మీదుగా పృథ్వీరాజ్ ప్రారంభించారు. ఎంపీటీసీ సభ్యుడు మేడిశెట్టి నాగమణి, సొసైటీ అధ్యక్షుడు సిరికి కృష్ణారావు, పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు గుత్తుల సత్యనారాయణ, వైఎస్సార్ సీపీ నేతలు పంపన గోవిందు, గొల్లు శ్రీను, మండ హరినాథరెడ్డి, భోగాల జాన్సన్, వెలగల సత్తిరెడ్డి, నల్లమిల్లి వెంకటరెడ్డి పాల్గొన్నారు.

రొయ్యల మేత వ్యాన్ బోల్తా

అంబాజీపేట: ముక్కామల-అమలాపురం బైపాస్ రోడ్డులో రొయ్యల మేతతో వెళుతున్న వ్యాన్ శుక్రవారం అదుపుతప్పి పక్కనున్న పంట బోదెలో బోల్తా పడింది. వ్యాన్‌లో ఉన్న డ్రైవర్‌తో పాటు, మరొకరు సురక్షితంగా బయటపడ్డారు. ఎవరికీ అపాయం జరగకపోవడంతో స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు.

పలు గ్రామాల్లో ఇళ్ల పట్టాల పంపిణీ



మండపేటలో ఇంటి పట్టాను అందజేస్తున్న చైర్‌పర్సన్ దుర్గారాణి, రాజుబాబు

కపిలేశ్వరపురం (మండపేట): పట్టణంలోని పలు వార్డుల్లో లబ్ధిదారులకు రిజిస్టర్డ్ ఇళ్ల పట్టాలను అందజేశారు. మున్సిపల్ చైర్‌పర్సన్ పతివాడ నూక దుర్గారాణి, కో ఆప్షన్ సభ్యులు రెడ్డి రాధాకృష్ణ, కమిషనర్ బి.రాము, వైస్ చైర్మన్ వేగుళ్ల నారయ్యబాబు, కౌన్సిల్ విప్ పోతంశెట్టి ప్రసాద్, జేసీఎస్ కన్వీనర్ యరమాటి వెంకన్నబాబు, కౌన్సిలర్ల చేతుల మీదుగా లబ్ధిదారులకు పట్టాలను పంపిణీ చేశారు. షేక్ అండ్ షేక్ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ షేక్ ఆలీఖాన్ బాబా, వైఎస్సార్ సీపీ పట్టణ కన్వీనర్ ముమ్మిడివరపు బాపిరాజు, జంగమ కార్పొరేషన్ డైరెక్టర్ మీగడ శ్రీనివాస్, కౌన్సిలర్ జొన్నపల్లి విజయలక్ష్మి, ముక్కా లక్ష్మి, నాయకులు అడబాల వీరబాబు, గిడుతూరి శివ తదితర నాయకులు పాల్గొన్నారు. మండపేట మండలంలోని జెడ్.మేడపాడు తదితర గ్రామాల్లో రిజిస్టర్డ్ ఇళ్ల పట్టాలను పంపిణీ చేశారు.

కపిలేశ్వరపురం మండలంలో...

వల్లూరులో జెడ్పీటీసీ సభ్యుడు పుట్టపూడి అబ్బు, సర్పంచ్ దాసి మీనాకుమారి చేతుల మీదుగా లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలను పంపిణీ చేశారు. మాచరలో సర్పంచ్ వాసంశెట్టి సునీత, సొసైటీ చైర్మన్ శ్రీనిబాబు పట్టాలను పంపిణీ చేశారు.